


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల

నిర్మల్ - కొమరం భీం ఆసిఫాబాద్

గురువారం 23 అక్టోబర్ 2025 పేజీలు 06


# ఇందిరా మహిళా శక్తి భవనాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి

**- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు నాణ్యతతో చేపట్టాలి - భవన నిర్మాణం నాణ్యవంతంగా, సమయానికి పూర్తి కావాలి**

**- వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక ప్రదేశం కేటాయించాలి - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** నిర్మల్ గ్రామీణ మండలంలోని నాగ్నాయిపేట గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవనం పనులను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భవన నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. భవన నమూనా మ్యాపులను పరిశీలించి, అవసరమైన సవరణలపై సూచనలు చేశారు. భవన నిర్మాణం నాణ్యవంతంగా, సమయానికి పూర్తి కావాలని, సరిపడినంతమంది కూలీలను నియమించి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక ప్రదేశం కేటాయించాలన్నారు. భవనం చుట్టూ హద్దుల గుర్తులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందిరా మహిళా శక్తి భవనాలు రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతను పెంపొందించేందుకు చేపట్టిన ప్రాధాన్యమైన కార్యక్రమమనికలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు నిర్మాణ పనుల పురోగతిని పర్యవేక్షించాలని సూచించారు.

అనంతరం కలెక్టర్ పట్టణంలోని బంగాల్‌పేట్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చేందుకు 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపడుతోందని, పనులను నాణ్యవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. దశలవారీగా నిధులు విడుదల చేయడం జరుగుతుందని, అధికారులు పర్యవేక్షణను క్రమం తప్పకుండా కొనసాగించాలని కలెక్టర్ అన్నారు. నిరుపేద లబ్ధిదారుల తమ సొంత ఇంటి కలను నెరవేర్చినందుకు ప్రభుత్వానికి, కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈఈ చందు జాదవ్, డీఈ తుకారం రాథోడ్, ఏఈఈ చందన్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసీల్దార్లు ప్రభాకర్, రాజు,ఎంపీడీవో గజానన్,హౌసింగ్, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సి. ఎం. ఆర్. లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలి ..జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :** 2024- 25 సంవత్సరం ఖరీఫ్, రబీ లకు సంబంధించి జిల్లాలోని రైస్ మిల్లులకు కేటాయించిన సి.ఎం.ఆర్. డెలివరీ లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి పౌరసరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు, రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2024- 25 సంవత్సరం ఖరీఫ్, రబీ లకు సంబంధించి జిల్లాలోని రైస్ మిల్లులకు కేటాయించిన సి.ఎం.ఆర్. డెలివరీ లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు, రైస్ మిల్లర్ల నిర్వాహకుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. కేటాయించిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేసుకుని 2025- 26 సంవత్సరం ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం కొరకు బ్యాంక్ గ్యారంటీలు, ఒప్పందాలు సమర్పించాలని తెలిపారు. లక్ష్యాలు పూర్తి చేయని డిఫాల్టర్ రైస్ మిల్లులకు ధాన్యం కేటాయించడం జరగదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.



## విద్యారంగ అభివృద్ధి దిశగా చర్యలు

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా ఇన్చార్జి విద్యాధికారి దీపక్ తివారి**



**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** విద్యారంగ బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా ఇన్చార్జి విద్యాధికారి దీపక్ తివారి తెలిపారు. బుధవారం జిల్లాలోని కెరమరి మండల గోయగం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇందాపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలను సందర్శించి రిజిస్టర్లు, వంటశాల, మధ్యాహ్న భోజనం నాణ్యత, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా ఇన్చార్జి విద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుందని తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి గుణాత్మక విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈ నేపథ్యంలో విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యను అభ్యసించాలని తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయడంతో పాటు తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పలు పాఠ్యాంశాలలో విద్యార్థులను ప్రశ్నలు అడిగి వారి అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం మండలంలోని ఝరి గ్రామపంచాయతీ పరిధిలోని కొలాంఝురి గ్రామాన్ని సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని పరిశీలించారు. నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులు నిర్దేశిత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకునే విధంగా అధికారులు అవగాహన కల్పించాలని తెలిపారు. నిబంధనల ప్రకారం ఇల్లు నిర్మించుకున్నట్లయితే సకాలంలో విడతలవారీగా బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రధానమంత్రి జన్ మన్ పథకం ద్వారా గ్రామంలో నూతనంగా మంజూరు చేయబడిన ఇండ్ల స్థలాన్ని పరిశీలించారు. గ్రామంలోని ప్రజలతో సమావేశమై త్రాగునీటి సదుపాయాలు, గ్రామంలో నెలకొన్న సమస్యల వివరాలను తెలుసుకొని త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు అందజేసినా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో పర్యాటకంపై ఆసక్తి పెంపొందించేందుకు గత నెల 19వ తేదీన జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన, డ్రాయింగ్, ఉపోద్ఘాతం పోటీలను నిర్వహించారు ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యాటకం రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో ప్రకృతి సౌందర్యం, జలపాతాలు, గిరిజన సంస్కృతి, చారిత్రక ప్రదేశాలు పర్యాటక ఆకర్షణగా నిలుస్తున్నాయన్నారు. విద్యార్థులు ఈ సంపదను తెలుసుకొని ప్రపంచానికి పరిచయం చేసే దిశగా ఆలోచించాలని తెలిపారు. అనంతరం విజేతలకు సర్టిఫికెట్లు, ట్రోఫీలు కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా పర్యాటక అధికారి రవికుమార్, గైడ్ లింగన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




## పోలీసుల కోసం తమవంతుగా బ్లూ బీమ్ యూత్

**తలమడుగు అక్టోబర్ 22 సూర్య మేజర్ న్యూస్:** తలమడుగు మండల కేంద్రానికి చెందిన బ్లూ భీమ్ యూత్ సభ్యులు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ పురస్కరించుకొని జిల్లా కేంద్రం లో ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తాన్ని దానం చేశారు. అనంతరం డి.ఎస్.పి జీవన రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాధిక, యూత్ సభ్యులు శివకృష్ణ, సతీష్ ,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.




## కొండాపూర్ యాపలో కొమురం భీమ్ జయంతి వేడుకలు

**కాసిపేట, సూర్య మేజర్ న్యూస్ :** కాసిపేట మండలం కొండాపూర్‌లో ఆదివాసీ సేనా ఆధ్వరంలో కుంరం భీం 125వ జయంతి సందర్భంగా కుంరం భీం విగ్రహానికి పూలమాలలు నివాళ్లర్పించారు. కాసిపేట మండలం ఆదివాసీ సేన అధ్యక్షుడు మడావి వెంకటేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ పెంద్రం శంకర్, మాజీ ఎంపీటీసీ మడావి భీంరావు, ఆడె శంకర్, కుర్సెంగ రాజేష్, కొట్నాక తిరుపతి, సుధాకర్ రెడ్డి, తిరుపతి రాజ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు

## గుణాత్మక విద్య అందించాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**నెన్నెల, సూర్య మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు గుణాత్మక విద్య అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నెన్నెల మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, రిజిస్టర్లు, వంటశాల, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని తెలిపారు. మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, వ్యక్తిగత పరిశుభ్రత ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. విద్యాలయం పరిధిలో చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థినులకు ఫిజిక్స్ సబ్జెక్టులో పలు అంశాలను బోధించి వారి అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. తహసిల్దార్ శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి హై లతో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి ఉద్యోగుల హాజరు పట్టికను పరిశీలించారు. అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, మండల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. మొక్కలు నాటేందుకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిశీలన పురోగతిని పరిశీలించి రికార్డులను సరి చూసి, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ రకాల ధ్రువపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. పాఠశాలలో చేపట్టిన మూత్రశాలల నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులను వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేయాలని, ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మధ్యాహ్న భోజనం నాణ్యత, నిత్యవసర సరుకులు నిల్వ చేసే గదిని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. వంట సమయంలో పారిశుద్ధ్య నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దుష్ప్రచారాలు చేసే వారిపై చర్యలు తప్పవు

### - మావల పోలీస్ స్టేషన్ కేసు ఘటనలో వ్యక్తుల మొబైల్ ఫోన్లలో ఎలాంటి అస్లీల, అభ్యంతరకర ఫోటోలు లేవు- అసత్య ప్రచారాలు సోషల్ మీడియాలో,వాట్సప్ నందు చేసిన వారిపై, అడ్మిన్లపై చర్యలు - డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి




**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్ :** మావల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన కేసులో ఎవరైనా దుష్ప్రచారాలు చేసిన మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రవర్తించిన వారిపై చర్యలు తప్పవని ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. వ్యక్తుల మొబైల్ ఫోన్లలో ఎలాంటి మహిళల అస్లీల ఫోటోలు ఉన్నాయంటూ సోషల్ మీడియా నందు లేదా వాట్సాప్ ల నందు దుష్ప్రచారం చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. మహిళలు లేదా బాధితులు ఎవరి కారణంగానైనా బాధింపబడినట్లైతే నిర్భయంగా జిల్లా పోలీసులు యంత్రాంగాన్ని సంప్రదించవచ్చని ఫిర్యాదులు చేయవచ్చని వారిపై కేసులు నమోదు చేయబడతాయని తెలిపారు. మహిళల న్యూడ్ ఫోటోలు మొబైల్ ఫోన్లో ఉన్నాయని విషయం అవాస్తవం, వాటిని పూర్తిగా పరిశీలించడం జరిగిందని తెలిపారు. మహిళలు ఎవరి చేత అయిన సోషల్ మీడియా లో గానీ, నేరుగా గానీ బాధింపబడినట్లైతే, వేధింపులకు గురైనట్లయితే, బ్లాక్ మెయిల్ కి గురైనట్లయితే నిర్భయంగా జిల్లా పోలీసులను సంప్రదించాలని, నేరస్థులను గుర్తించి చట్ట ప్రకారం కఠిన చర్యలను తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వారి వివరాలను గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ విషయంపై వాస్తవాలు తెలుసుకోకుండా ఎవరైనా ధర్నాలకు ఎలాంటి నిరసన కార్యక్రమాలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

# కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో గల నెమిల్ల గుట్ట ఏమైంది...?

### - కన్నాల గ్రామపంచాయతీలో భూ కబ్జాదారులకు వత్తాసు పలుకుతున్న ప్రజాప్రతినిధులు - పట్టించుకోని సంబంధిత అధికారులు.!

**బెల్లంపల్లి, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం లోని కన్నాల గ్రామపంచాయతీ నందు నేమిల్ల గుట్టని కొంతమంది రియల్ ఎస్టేట్ మరియు రాజకీయ పలుకుబడి ఉన్న వ్యక్తులు నెమిల్ల గుట్టను మాయం చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ ఫ్లాట్లు చేస్తున్నారనీ ఐక్య కార్మికుల సంఘాల వేదిక నాయకులు మాట్లాడారు. ఈ ప్రాంతంలో దాదాపు 20, 30 సంవత్సరాల క్రితం నెమిళ్ళ గుట్ట ఉండేది. ఇక్కడ నెమేళ్ళు ఉండేవి అందుకే ఆ గుట్ట ప్రాంతాన్ని నేమిల్ల గుట్ట అని నామకరణం ఉండేది. కానీ కరోనాకాలం రోజులలో అది అదనుగా వినియోగించుకొని కొంతమంది భూ కబ్జామాఫియా వ్యక్తులు నామరూపాలుగా లేకుండా చేసి ఆ మట్టిని అక్కడ ఉన్నటువంటి చెరువు నందు నింపి చెరువు కూడా లేనివిధంగా ఫ్లాట్లు చేసి విక్రయిస్తున్నారు. దీనికి గతంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ నాయకులు కూడా వత్తాసు పలికిన సంఘటనలు ఉన్నాయి. ఈ ప్రాంతమంతా బఫర్ జోన్ క్రింద వస్తుంది, అయినా యదేచ్ఛగా తిరుమల హిల్స్ పేరుతో ఫ్లాట్లు చేసి విక్రయించడం జరుగుతున్నది. తిరుమల హిల్స్ తో పాటు ఇంకో



రెండు పేర్లతో రియల్ ఎస్టేట్ వ్యాపారం కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా నియోజకవర్గ ఎమ్మెల్యే చొరవ తీసుకుని నేమిళ్ల గుట్ట తొలగించుటకు సహకరించిన నాయకులపై మరియు ఫ్లాట్లు విక్రయిస్తున్న తిరుమల హిల్స్ వ్యక్తులపై న్యాయపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. అలాగే కన్నుల గ్రామపంచాయతీలో గల సర్వే నంబర్ 60లో 55 ఎకరాల 18 గుంటలు ప్రభుత్వ భూమిని భూమిలేని పేదలకు ఇంద్రమ్మ గృహాలకు కేటాయించాలని, లేనిపక్షంలో జరగబోయే ఆందోళన కార్యక్రమాలకు ఇరిగేషన్ డిపార్ట్మెంట్, మరియు సంబంధిత అధికారులు బాధ్యత వహించవలసి ఉంటుందని ఐక్య కార్మికుల సంఘాల వేదిక డిమాండ్ చేస్తున్నదని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టి. మని రామ్ సింగ్ తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు, యండి. చాంద్ పాషా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు, అంబాల మహేందర్ సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు, గోగార్ల శంకర్ ఏఐకేకేఎస్ రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### రీమ్మ గ్రామంలో కొలబోడి పూజలతో

# దండారి ఉత్సవాలు ముగింపు



**అక్టోబర్ 22 సూర్య మేజర్ న్యూస్**

దీపావళి పండుగకు పది రోజుల ముందు భోగి పూజలతో దండారి ఉత్సవాలు ప్రారంభమై కొలబోడి పూజలతో ముగిశాయి. బుధవారం మండలంలో రీమ్మ, సుంకిడి, జాకిర్ గూడ, పలు ఆదివాసీ గ్రామాల్లో గుస్సాడీ దండారి ఉత్సవాలను కొలబొడి ప్రత్యేక పూజలతో ముగింపు పలికారు.దీపావళి పండుగ సందర్భంగా ప్రతి గ్రామంలో ఆదివాసీ సంస్కృతి సంప్రదాయ వాయిద్యాలు, చాచోయ్,నృత్యం,కోలాటం, రేల పాటలు ప్రత్యేక గుస్సాడి వేషధారణతో ఆట పాటలతో కొనసాగిన ఈ వేడుకలకు ఆదివాసీ గోండు సంప్రదాయ పూజలు చేసి ముగింపు పలికారు.గ్రామ శివారులో ఉన్న ఇప్ప చెట్టు కింద ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలను ముగించారు. కార్యక్రమంలో గ్రామ పటేల్ సిడం శంకర్,దేవరి ప్రహ్లాద , మహాజన్ సార్మేడి అమృత్ రావ్, మాజీ సర్పంచ్ పెందుర్ అనిల్ కుమార్, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## మిత్రుని కుటుంబానికి అండగా పదవ తరగతి మిత్రులు

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :** ఖానాపూర్ మండలం బిర్నంది గ్రామానికి చెందిన ఆర్మూరి రవి ఇటీవల గ్రామ సమీపంలోని కడెం ప్రాజెక్టు బ్యాక్వాటర్లో చేపల వేటకు వెళ్ళి, చేపలు పట్టేందుకు ఏర్పాటు చేసిన వలల వద్దకు తెప్పపై వెళ్లేక్రమంలో ప్రాజెక్ట్ లో జారిపడి మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. వీరిది పేద కుటుంబం కావడంతో , రవి స్నేహితులు 1999 -2000 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు వారి కుటుంబానికి అండగా ఉన్నారు. ఆర్థిక సహాయంగా అందరూ కలిసి రవి కుటుంబానికి 18,000 రూపాయలు అందించారు. భవిష్యత్తులో మిత్రుని కుటుంబానికి అండగా ఉంటాను వారు తెలిపారు. ఇందులో పలువురు పాల్గొన్నారు.



## జిల్లా స్థాయి గోసేవ పరీక్షలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో మస్కాపూర్ విద్యార్థులు

**ఖానాపూర్ టౌన్ అక్టోబర్ 22 సూర్య మేజర్ న్యూస్**

మస్కాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తెలంగాణ గోసేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి పరీక్షలో మొదటి,రెండవ,నాల్గవ,ఐదవ స్థానాల్లో నిలిచారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో జరిగిన




కార్యక్రమంలో మొదటి స్థానం పొందిన విద్యార్థి బలగం నవ్య,రెండవ స్థానం పొందిన అభినయ్,నాల్గవ స్థానం పొందిన గడ్డి సంజన,ఐదవ స్థానం పొందిన దీప్తి లను పాఠశాలలో ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ నెల 26 న హైదరాబాద్ లోని కేశవ నిలయం లో జరిగే రాష్ట్రస్థాయి పరీక్షలో మొదటి స్థానం పొందే వారికి రాష్ట్ర గవర్నర్ అవార్డ్ తో పాటు లక్ష రూపాయల నగదు బహుమతి అందిస్తారని, అందులో కూడా విజయం సాధించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు, తౌంటి శంకర్, కుర్ర శేఖర్, జాడి శ్రీనివాస్, వెన్నం అంజయ్య, షేక్ ఇమ్రాన్, రాపర్తి కిషన్ ప్రసాద్ తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## అమరవీరుడు అష్ఫాఖుల్లాఖాన్ జయంతి వేడుకలు

**మందమర్రి, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్**

మాతృభూమి విముక్తి కోసం ప్రాణాలను తృణప్రాయంగా భావించిన అమర యోధుడు అష్ఫాఖుల్లాఖాన్ జయంతిని పురస్కరించుకుని మాజీ ఆర్మీ జవాన్ రాజేష్ కుమార్ పిహ్వాల్-రాణి పిహ్వాల్ దంపతుల ఆధ్వర్యంలో వేడుకను ఘనంగా నిర్వహించారు. బుధవారం పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో అష్ఫాఖుల్లాఖాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం మాట్లాడుతూ 22 అక్టోబర్ 1900 వ సంవత్సరంలో ఉత్తరప్రదేశ్ లోని షాజహాన్ పూర్ ముస్లిం కుటుంబంలో జన్మించి చిన్ననాటి నుండే స్వతంత్ర భావాలను సంతరించుకున్న ఆయన ప్రజల జీవన పరిస్థితుల విరీద దృష్టి సారించటంతో చదువు విరీద పెద్దగా శ్రద్ధచూపలేదని, తల్లి నుండి సాహిత్యాభిలాష పెంచుకున్న ఆయన మంచి ఉర్దూ కవిగా రూపొంది, హిందూస్థాన్ రిపబ్లికన్ ఆర్మీ ద్వారా విప్లవోద్యమంలో భాగస్వామి అయ్యారు. ఆర్మీ సభ్యునిగా బిస్మిల్ నేతృత్వంలో జరిగిన పలు యాక్షన్‌లలో చురుగ్గా అష్ఫాఖ్ పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక చర్యలను నిరసిస్తూ కవితలు రాస్తూ పరాయి పాలకుల పట్ల గల వ్యతిరేకతను చిన్నతనంలోనే వ్యక్తంచేశారు. చిన్న వయసులోనే దేశభక్తి భావాన్ని పెంపొందించుకొని స్వాతంత్ర పోరాటంలో ఆసక్తిని పెంచుకొని గాంధీజీ సహాయాన్ని నిరాకరణ ఉద్యమంతో స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నాడన్నారు. బానిసత్వపు సంకెళ్లు తెగిపోతాయని ఎంతో ఆత్మవిశ్వాసంతో దేశ భవిష్యత్తును ప్రకటించిన అష్ఫాఖుల్లా ఖాన్ ఉరితాడును సంతోషంగా స్వీకరిస్తూ, తన వందేళ్ళ జీవితాన్ని 27 ఏళ్ళకే ముగించుకుని తరలి వెళ్ళిపోయారు. చిన్నతనం నుండి దేశ స్వతంత్రం కోసం వీరోచితంగా పోరాడి దేశ స్వతంత్రం కోసం వీర మరణం పొందారని ఆయన సేవలను కొనియాడారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి దేశభక్తిని పెంపొందించుకోవడంతోపాటు స్వాతంత్ర సమరయోధులను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం మాజీ సైనికుడు రాజేష్ పిహ్వాల్ మాట్లాడుతూ విద్యార్థులు దేశభక్తి భావాన్ని పెంపొందించే లక్ష్యంతో పాఠశాలలో స్వాతంత్ర సమరయోధుల మహనీయుల జయంతి వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**కాగజ్నగర్, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**

కొమురం భీం ఆసిఫా బాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో ఈ రోజు బుధవారం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దీపావళి సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు పట్టణ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాగజ్నగర్ పట్టణ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి ని






ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాలని కోరామనీ నిధులు మంజూరు కాగానే పనులు మొదలు పెడతామని అన్నారు. సిర్పూర్ నియోజకవర్గం మీదుగా నాగపూర్, హైదరాబాద్ మధ్య జాతీయ రహదారి నిర్మాణం అలైన్మెంట్ ప్రక్రియ చివరి దశకు వచ్చిందని డిపిఆర్ కోసం ఎన్ హెచ్ ఏ ఐ. చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

## తెలంగాణ ప్రజలు విద్యార్థుల ఆత్మ బలిదానులతో సాధించిన తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను పట్టించుకోవట్లేదు-కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలుపరచాలి-లైవ్ జిల్లా అధ్యక్షుడు మహేందర్‌జాదవ్

**నేరడిగొండ అక్టోబర్ 22 సూర్య మేజర్ న్యూస్**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కొరకు తెలంగాణ విద్యార్థులు ఆత్మ బలిదానాలు సంఘర్షణలతో తెలంగాణ సాధించిన గాని ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను పట్టించుకోవడంలేదని లైవ్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు హామీలలో ఏ ఒక్కటి పూర్తిగా అమలు జరగడం లెదు అన్నారు. ఒంటరి మహిళా పింఛన్, వికాలంగులకు పెంఛన్లు అందడం లేదన్నారు. ప్రజలపై చిత్తశుద్ధి లేని ప్రభుత్వాలు తెలంగాణాలో రాజ్యమేలూతున్నాయాన్నారు. ఎటువంటి సమస్యల పరిష్కరానికి తెలంగాణా



రాష్ట్రాన్ని సాధించామో ఇప్పటికి అవే సమస్యలున్నాయన్నారు. ప్రజపాలన అనేది కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల వరకే ఉందన్నారు. కొట్లాడి సాధించిన తెలంగాణాలో ప్రజల కన్నీరు తప్ప మరేమి మిగులలేదు. ఒక వైపు నిరుద్యోగుల కన్నీరు మరో వైపు వితంతు, వికలాంగుల కన్నీరు మిగలింది అని అన్నారు. ప్రభుత్వాలు ఇప్పటికైనా మేలుకొని 6 గ్యారంటీలను పక్కడబందిగా అమలు పరచాలి అన్నారు. లేదంటే రాబోయే సమయంలో ప్రజలు నాయకులకు తగిన బుద్ధి చెబుతారు అని లైవ్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు మహేందర్ జాధవ్ అన్నారు.

## దేవాపూర్ పీఎస్ లో ఓపెన్ హౌస్

**కాసిపేట్, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**

కాసిపేట మండలంలోని దేవాపూర్ పోలీస్ పోలీస్ లో బుధవారం ఓపెన్ హౌస్ నిర్వహించినట్లు ఎస్ఐ గంగారం తెలిపారు. ఈ మేరకు పోలీస్ విధుల నిర్వహణ, పోలీస్ స్టేషన్ నిర్వహణ, ఆయుధాల వినియోగంకు సంబంధించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




## మండల కేంద్రంలో కలెక్టర్ ఆకస్మికతనికి

**నెన్నెల, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థులకు సులభతరంగా అర్థమయ్యే గుణాత్మక విద్య అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, రిజిస్టర్లు, వంటశాల, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు




గుణాత్మక విద్యను అందించాలని తెలిపారు. మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు.. పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, వ్యక్తిగత పరిశుభ్రత ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని కోరారు. విద్యాలయం పరిధిలో చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థినులకు ఫిజిక్స్ సబ్జెక్టులో పలు అంశాలను బోధించి వారి అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం తాసిల్దార్ ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించారు. ఉద్యోగుల హాజరు పట్టికను పరిశీలించారు. అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, మండల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. మొక్కలు నాటేందుకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిశీలన పురోగతిని పరిశీలించి రికార్డులను సరి చూసి, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ రకాల ధ్రువపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. పాఠశాలలో చేపట్టిన మూత్రశాలల నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులను వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేయాలని, ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మధ్యాహ్న భోజనం నాణ్యత, నిత్యవసర సరుకులు నిల్వ చేసే గదిని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. వంట సమయంలో పారిశుద్ధ్య నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్, తహసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో అహ్మద్ హై సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కపాస్ కిసాన్ యాప్ పై అవగాహన సదస్సు

**లక్షెట్టిపేట, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**

పత్తి కొనుగోలు కు నూతన విధానం లో భాగంగా కపాస్ కిసాన్ అనే యాప్ వినియోగించు విధానంపై రైతులకు అగ్రికల్చర్ అధికారులు అవగాహన కలిపించారు. బుధవారం మండలంలోని డొడేపల్లి గ్రామ



పంచాయతీ లో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నూతనంగా ప్రవేశపెట్టిన కపాస్ కిసాన్ యాప్ పోస్టర్స్ ను ఏఈఓ సాయిని శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్బంగ ఆయన మాట్లాడుతూ పత్తి రైతులు మీ యొక్క పాత మొబైల్ నెంబర్ లు ప్రస్తుతం ఆధార్ కు లింక్ ఉన్న కొత్త ఫోన్ నెంబర్ ను అందరూ మార్చుకోవాలన్నారు. కపాస్ కిసాన్ అనే యాప్ ద్వారా రైతులు స్లాట్ బుక్ చేసుకొని సీసీఐ సెంటర్ లో పత్తి విక్రయించాలని సూచించారు. రైతులు స్మార్ట్ ఫోన్ లోని ప్లే స్టోర్ నుండి కపాస్ కిసాన్ అనే యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని, మధ్య దళారులకు నమ్మి మోసపోవద్దని అన్నారు. పత్తి విక్రయాలలో యాప్ వినియోగంలో సందేహాలు ఉంటే తమను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ కొత్త సుజాత, టెక్నీకల్ అసిస్టెంట్ బి. రాజన్న, రైతులు పాల్గొన్నారు.

## బియ్యం,నిత్యావసర సరకులను అందించిన ఎస్ ఐ

**భీమిని, సెప్టెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**

రామగుండం పోలీస్ కమిషనరేట్ బెల్లంపల్లి సబ్ డివిజన్ భీమిని పోలీస్ స్టేషన్ ఎస్ ఐ ఎం విజయ్ కుమార్,అలాగే సి బ్బంది .ఇటీ వల ఓ మహిళ



మృతి చెందిన కుటుంబానికి బుధవారం బియ్యం..ఇంకా నిత్య అవసర సరుకులు అందించారు, పి ఎస్ పరిధిలోని చిన్నగుడిపేట గ్రామా నికి చెందిన అరికిల స్వప్న (ఒక్కక్క) అనే మహిళా ఇటీవల అనారోగ్యంతో చనిపోవడంతో పుట్టెడు ధుఖంలో ఉన్న నిరుపేద కుటుంబాన్ని ఎస్ఐ పరామర్శించారు. మృతురాలు భర్త శ్రీనివాస్‌కు ఇటువంటి సమయంలో దైర్యంగా ఉండాలని మనోదైర్యంన్ని కోల్పోవద్దని చెప్పి, వారి కుటుంబానికి సహాయం అందించారు. ఎస్ఐతో పాటు సిబ్బంది. శ్రీనివాస్, లక్ష్మణ చారి, మహేశ్వరి, వినోద్ కుమార్, ఇంకా గ్రామానికి చెందిన పెసరి లింగమూర్తి తొగరి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## ఘనంగా కొమురం భీం జయంతి వేడుకలు

**కాసిపేట, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**

కాసిపేట మండలం దేవాపూర్ గ్రామంలో కుంరం భీం 125వ జయంతి సందర్భంగా కుంరం భీం విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ కుంరం భీం పోరాటం చేసి ఇన్నేళ్లవుతున్నా ప్రభుత్వాలు ఆదివాసీలను పట్టించుకోకుండా ఉన్న చట్టాలను కాల రాస్తూ అభివృద్ధికి ఆమాడ దూరంలో ఉంచుతున్నారని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. ఇకనైనా ప్రభుత్వం కుంరం భీం పోరాటాని దృష్టిలో ఉంచుకొని ఆదివాసులను అన్ని విధాలుగా ఆదుకోవాలనలన్నారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి ఆడే జంగు, జిల్లా గౌరవాధ్యక్షులు పెంద్రం హన్మంతు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మడావి అనంత రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బొల్లు రమణా రెడ్డి, సంద్ర భూమయ్య, ఆత్రం శ్రీనివాస్, మడావి ధర్మరావ్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి



## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో నవంబర్ 1వ తేదీ నుండి పత్తి కొనుగోలు చేపట్టనున్నందున రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, మంచిర్యాల మార్కెటింగ్ అధికారి షహబుద్దీన్, ముఖ్య ప్రణాళిక అధికారి సత్యంలతో కలిసి సి. సి. ఐ. అధికారులు, జిన్నింగ్ మిల్లుల నిర్వహకులతో పత్తి కొనుగోలు అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం సి సి ఐ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి కనీస మద్దతు ధర చెల్లించి పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు దళారులకు పత్తిని విక్రయించి మోసపోకుండా కొనుగోలు కేంద్రాలలో విక్రయించి కనీస మద్దతు ధరతో లబ్ధి పొందాలని తెలిపారు. 2025- 26 సంవత్సరంలో కనీస మద్దతు ధర క్రింద సి.సి.ఐ. కు పత్తి విక్రయించేందుకు ప్రభుత్వం ప్రారంభించిన కపాస్ కిసాన్ యాప్ లో రైతులు తమ వివరాలు నమోదు చేసుకుని, పత్తి విక్రయానికి స్లాట్ బుక్ చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. నిబంధనల ప్రకారం పత్తిలో తేమ 12 శాతం కంటే తక్కువగా ఉండాలని, నాణ్యతలేని / రంగు మారిన / వర్షానికి తడిసిన పత్తిని కొనుగోలు చేయడం జరగదని, రైతులు విక్రయించేందుకు విడి పత్తిని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. ఆధార్ ప్రామాణికరణ జరిగిన తరువాతనే పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతులు తమ ఆధార్ కార్డులో వేలిముద్ర, కంటి స్కాన్, మొబైల్ నెంబర్ అనుసంధానం నవీకరణ చేసుకోవాలని తెలిపారు. ఆధార్ నంబర్ కు అనుసంధానం చేయబడిన బ్యాంకు ఖాతాలో మాత్రమే చెల్లింపులు జరుగుతాయని, ఆధార్ కార్డులో ఫోటో కలిగి ఉన్న రైతు మాత్రమే తక్పట్టిలో ఫోటో దిగాలని తెలిపారు.



వ్యవసాయ విస్తరణ అధికారులు క్రాప్ బుకింగ్ డేటా ప్రకారం ధ్రువీకరణ చేయాలని, పత్తిలో తేమ శాతం, కనీస మద్దతు ధర, నిబంధనలు తెలిసేలా గ్రామాలలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుండి పత్తి జిల్లాలోకి రాకుండా సరిహద్దుల వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా సి.సి.ఐ. కేంద్రాలలో పత్తిని విక్రయించి మద్దతు ధర పొందాలని, దళారులు కొనుగోలు చేసిన పత్తిని కొనుగోలు కేంద్రాలలోకి అనుమతించకూడదని తెలిపారు. రెవెన్యూ అధికారి, మండల వ్యవసాయ అధికారి, పోలీస్ అధికారులతో కూడిన కమిటీ ఏర్పాటు చేసి కొనుగోలు ప్రక్రియపై పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

### స్వల్పకాలిక నైపుణ్య అభివృద్ధి శిక్షణ అందించేందుకు

# సంస్థల నుండి ప్రతిపాదనల స్వీకరణ

### - జిల్లా అల్పసంఖ్యాక సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి

**మంచిర్యాల,అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని నిరుద్యోగ మైనారిటీ (ముస్లిం, బౌద్ధ, పార్సి, సిక్కు, జైన) యువకులకు తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆదేశాల మేరకు స్వల్పకాలిక నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించడం కొరకు ప్రభుత్వ, ప్రసిద్ధ ప్రైవేట్ సంస్థల నుండి ప్రతిపాదనలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా అల్పసంఖ్యాక సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ ప్రొఫెషనల్, ఐ.టి. రంగాలలో నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అనుబంధమైన ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల ద్వారా ఉచిత శిక్షణ అందించబడుతుందని, ఇందు కొరకు ఆయా సంస్థల నుండి ప్రతిపాదనలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రతిపాదనల ద్వారా విద్యావంతులైన నిరుద్యోగ మైనారిటీ యువతకు ప్రస్తుత ఉద్యోగ మార్కెట్ లో అధిక డిమాండ్ ఉన్న రంగాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఎంపికైన సంస్థలు శిక్షణ ఇవ్వడమే కాకుండా, శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు కూడా కల్పించవలసి ఉంటుందని తెలిపారు. సంస్థ రిజిస్ట్రేషన్ / ఇన్ కార్పొరేషన్ సర్టిఫికెట్ వివరాలు, చిరునామా, సంప్రదింపు నెంబర్, నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అనుబంధ సర్టిఫికెట్ (తప్పనిసరి), గత 3 ఆర్థిక సంవత్సరాల ఆదాయ పన్ను రిటర్న్లు, ఆడిట్ నివేదికలు, గత 3 సంవత్సరాలలో అందించిన నైపుణ్య శిక్షణ ప్రదర్శన, కోర్సు పూర్తి చేసిన సర్టిఫికెట్లు / సంబంధిత ప్రభుత్వ (రాష్ట్ర/ కేంద్ర) సంస్థల ద్వారా జారీ చేయబడిన వర్క్ ఆర్డర్లు, తృతీయ పక్ష అంచనా నివేదిక - సంస్థ అందించిన శిక్షణ నాణ్యత పై ధ్రువీకరణ, సంస్థ అందించిన శిక్షణల విజయ గాథలు - ఫోటోలు, గత సంవత్సరంలో ఉపాధి కల్పించిన రికార్డులు/ బ్యాంకు స్టేట్మెంట్లు (తప్పనిసరి), జిల్లాలో ఉన్న శిక్షణ కేంద్రాల వివరాలు, పనిచేస్తున్న సిబ్బంది అర్హతల జాబితా వివరాలతో శిక్షణ సంస్థలు తమ ప్రతిపాదనలను జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయంలోని మొదటి అంతస్తులో గల ఎఫ్ - 5 లోని జిల్లా అల్పసంఖ్యాక సంక్షేమ శాఖ కార్యాలయంలో నవంబర్ 6వ తేదీలోగా సమర్పించాలని తెలిపారు.

---


# పరిశుభ్రంగా ఉన్న వాడలకు బహుమతులు

### - ప్లాస్టిక్ నిషేధానికి చర్యలు
### - జనరల్ మేనేజర్ విజయ భాస్కర్ రెడ్డి

**బెల్లంపల్లి, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**

ఇంటి పరిసరాలను మాత్రమే కాకుండా వాడను పరిశుభ్రంగా ఉంచుతున్న ప్రతి కుటుంబానికి స్వచ్ఛత ప్రోత్సాహక బహుమతులు అందించనున్నట్లు బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. విజయ భాస్కర్ రెడ్డి అన్నారు.





స్పెషల్ క్యాంపెయిన్ 5.0 కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున గోలేటి లోని జిటిసిఓఏ క్లబ్ పరిసరాల్లో స్వచ్ఛత కోసం శ్రమ దానం చేశారు. గంటన్నర పాటు జనరల్ మేనేజర్ విజయ భాస్కర్ రెడ్డి, ఏరియా అధికారులు, జనరల్ మేనేజర్ కార్యాలయ ఉద్యోగులతో కలిసి చెత్త, గడ్డి మొక్కలు, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. గాలి వానకు విరిగిపోయి ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగులు తమ ఇంటిని ఎలాగైతే పరిశుభ్రంగా ఉంచుకుంటారో అదేవిధంగా పరిసరాలను ఉండేలా చూసుకోవాలని కోరారు. త్వరలోనే గోలేటి టౌన్ షిప్‌లో పర్యటించి చెత్త లేకుండా పరిశుభ్రంగా ఉన్న వాడలు కాలనీ లోని ప్రతి ఇంటికి ఒక ప్రోత్సాహక బహుమతి అందిస్తామని పేర్కొన్నారు. బెల్లంపల్లి ఏరియాలో ప్లాస్టిక్ పూర్తిగా నిషేదానికి చర్యలు చేపడతామని తెలిపారు. ఉద్యోగ కుటుంబాలు ప్లాస్టిక్ వినియోగానికి బదులుగా పేపర్, గ్లాస్, మట్టి వస్తువులను వినియోగించాలని కోరారు.మరో పదిరోజుల పాటు స్వచ్ఛత కార్యక్రమాన్ని ఇలాగే కొనసాగించాలని ఉద్యోగులకు సూచించారు. ఉత్సాహంగా పనిచేసిన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మారం శ్రీనివాస్, ఏరియా అధికారుల సంఘం నాయకుడు ఉజ్వల్ కుమార్ బెహరా, ఎస్ఓ టు జిఎం కె. రాజమల్లు, డీజీఎం (సివిల్) ఎస్కే మదీనా బాషా, ఇంచార్జి ఎన్విరాన్మెంట్ అధికారి రమేష్, ఏరియా సెక్యూరిటీ అధికారి శ్రీధర్, ఫైనాన్స్ మేనేజర్ రవికుమార్, ఎస్టేట్ అధికారి సాగర్, ఐటీ మేనేజర్ ముజీబ్, ఏరియా క్వాలిటీ అధికారి రాజేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

---

# దండారి ఉత్సవంలో ఉత్సాహం

### - ఏత్మసార్ పేన్‌కు ప్రత్యేక పూజలు

**సిరికొండ, అక్టోబర్ 22 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కోసు పటేల్ గూడ గ్రామంలో బుధవారం సాయంత్రం దండారి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వడగామ్ గ్రామానికి చెందిన ఆదివాసీ గ్రామస్థులు దండారి బృందంతో కోసు పటేల్ గూడకు చేరుకొని సాంప్రదాయ నృత్యాలు, గీతాలతో గ్రామాన్ని సందడి చేశారు. గురువారం ఆదివాసీల ఆరాధ్య దేవత ఏత్మసార్ పేన్కు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఆదివాసీ గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలను మరువకూడదని పిలుపునిచ్చారు. మన పండుగలు తాతల నుంచి మనవళ్లకు కొనసాగుతున్నాయని, ఆదివాసీలకు దీపావళి పండుగ ఎంతో ప్రాధాన్యం కలదని, మన పూర్వీకుల ఆచారాలను సజీవంగా ఉంచుకోవాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ కుమరం రావుజీ, దేవరి కుమరం జంగుబాపు, మహాజన్, కోరెంగ వాగు, కర్భారి కుమరం కోసేరావ్, కుమరం యాదోరావ్, లింబరావ్, వడగామ్ పటేల్ మెస్రం చిన్ను పటేల్, సంతోష్, మాధు గ్రామ పెద్దలు యూత్ యువకులు తదితరులు పాల్గొన్నారు. గ్రామ యువత సాంప్రదాయ వేషధారణలో నృత్యాలు చేస్తూ ఉత్సవాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు.






---

# పశువులకు ఉచిత టీకాలు

**కాసిపేట, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ధర్మరావు పేట గ్రామంలో సుమారుగా 980 పశువులకు ఉచిత గాలికుంటు టీకాలు వేసినట్లు డాక్టర్ సరిత తెలిపారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ సంతోష్,గోపాలమిత్ర శ్యామ్, రవీందర్, నారాయణ, శ్రీనివాస్, సందీప్, పాడి రైతులు పాల్గొన్నారు.



# రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా పాల్గొన్న ప్రజలు, యువత, పోలీసులు

**- అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు భారీ ఎత్తున మెగా రక్తదాన శిబిరం నిర్వహణ - జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛందంగా రక్తదానం చేసిన 817 మంది ప్రజలు, యువత, పోలీసులు**

**- స్వయంగా రక్తదానం చేసి సిబ్బందికి ఆదర్శంగా నిలిచిన జిల్లా ఎస్పీ - అత్యవసరమైన సమయంలో ప్రాణాలను కాపాడేది రక్తం, రక్తదానం మహోన్నతమైనది- రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ప్రశంసా పత్రాలు అందజేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**





**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ రక్తదాన శిబిరానికి భారీ ఎత్తున స్పందన లభించిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలిపారు. బుధవారం స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు ఏర్పాటు చేయబడిన రక్తదాన శిబిరంలో జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొని, రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన గావించి, భారీ ఎత్తున ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ల అధికారులు సిబ్బంది జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజలు భారీ ఎత్తున పాల్గొని అమరవీరుల జ్ఞాపకార్థం వారు చేసిన సేవలను స్మరిస్తూ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేశారు. ఈ రక్తదాన శిబిరాలలో దాదాపు జిల్లా వ్యాప్తంగా 817 యూనిట్ల రక్తాన్ని పోలీసులు, ప్రజలు, ఔత్సాహికుల రక్తాన్ని రిమ్స్ బ్లడ్ బ్యాంకుకు అందజేసినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ స్వయంగా రక్తదానాన్ని చేసి సిబ్బందికి స్ఫూర్తిదాయకంగా నిలవడం జరిగింది. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి జిల్లా ఎస్పీ స్వయంగా ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఈ సందర్భంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా అమరవీరుల సమస్మరణ వారోత్సవాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని, ఒకప్పటి పోలీసులు చేసిన త్యాగాలను జిల్లా ప్రజలకు సవివరంగా వివరించి పోలీసులు చేసే విధులపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఒకప్పటి అమరవీరుల ప్రాణ త్యాగాల ఫలితమే ప్రస్తుత ఆదిలాబాద్ జిల్లా ప్రశాంత వాతావరణ కి కారణమని గుర్తు చేశారు. ప్రజలు పోలీసు అమరవీరులను స్మరిస్తూ ఉండాలని తెలిపారు. ప్రజలు, పోలీసుల మధ్య సత్సంబంధాలను మెరుగుపరచుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉండాలని తెలిపారు. వృత్తిరీత్యా పోలీసులు ఉన్నతమైన వ్యక్తిత్వ భావాలు కలవారని, వారిని ప్రజలు గౌరవించాలని, రాత్రనకా, పగలనకా, పండుగలు, కుటుంబ సభ్యులను విడిచి, ప్రజా ధన ప్రాణ మాన రక్షణలో 24 గంటలు పోలీసు యంత్రాంగం విధి నిర్వహణలో ఉంటారని తెలిపారు. జిల్లా అభివృద్ధి పథంలో వెళ్లడానికి సంఘవిద్రోహశక్తులు ఆటంకాలుగా మారుతారని, మారుమూల గ్రామాలను సైతం అభివృద్ధి పథంలో తీసుకువెళ్లడానికి సంఘవిద్రవశక్తులతో పోరాడుతూ జిల్లా పోలీసు వ్యవస్థ అహర్నిశలు కృషి చేస్తుందని గుర్తు చేశారు. రక్తదానం శిబిరం పెద్ద ఎత్తున ప్రజలు పోలీసు సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు. రక్తం అనేది జీవితాలను కాపాడడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అక్టోబర్ 21 పోలీసు అమరవీరుల దినోత్సవ సందర్భంగా వారి త్యాగాలను గుర్తు చేస్తూ రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, డాక్టర్లు, రిమ్స్ డైరెక్టర్ జయసింగ్ రాథోడ్, డీఎస్పీలు ఎల్ జీవన్ రెడ్డి, పోతారం శ్రీనివాస్, కమతం ఇంద్ర వర్ధన్, పట్టణ సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, రిమ్స్ సిబ్బంది, ఎన్జీవో నాయకులు, ప్రజలు, యువజన సంఘాలు, ప్రైవేటు బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## బెల్లంపల్లిలో షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



**బెల్లంపల్లి, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని షీ టీమ్ ఆధ్వర్యంలో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ నందు విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా షీ టీం సభ్యులు మాట్లాడుతూ మహిళల భద్రత ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్, ఎవరైనా చెడుగా మాట్లాడిన, ప్రవర్తించిన తల్లిదండ్రులకు చెప్పాలని, మరియు వాటి నుంచి ఎలా బయటపడటంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని, ఎవరైనా వేధింపులకు గురిచేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు, లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు శ్రవణ్, దివ్య, మరియు కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొమురం భీం ఆశయాలను సాధించాలి - ఐక్య విద్యార్థి సంఘం నాయకులు.

**బెల్లంపల్లి, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**
కొమురం భీం జయంతి సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎస్టీ బాలుర వసతి గృహంలో కొమురం భీం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించటం జరిగింది. ఈ సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ భారత స్వాతంత్ర ఉద్యమంలో గిరిజనుల పోరాటాల స్థానం ఎంతో కీలకమైనదని, ఆదివాసీల ఉత్కంఠ, ప్రగతి కోసం చేసిన పోరాటాలు, కొన్ని శతాబ్దాల కాలం గడిచినా, అధికారిక చరిత్రలో ఎక్కువగా చోటు పొందలేకపోయాయని, తెలంగాణలో కొమరం భీం జీవితం, అతని తత్వం, ఆయన నినాదం, ఈ గిరిజనుల పోరాటానికి శాశ్వత చిహ్నంగా నిలిచిందని, ఆయన మాటల్లో "జల్, జంగిల్, జమీన్" అనే మాటలు గిరిజనుల హక్కుల, స్వాభిమానాన్ని ప్రతిబింబిస్తాయి.1901లో అక్టోబర్ 22 రోజున ఆదిలాబాద్ జిల్లా (ప్రస్తుత కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా) లోని సంకెపల్లి గ్రామంలో గోండు తెగకు చెందిన తండ్రి కొమరం చిన్నూ, తల్లి సొంబాయి దంపతులకి కొమరం భీం జన్మించాడని, అతని బాల్యం పేదరికం, సామాజిక అన్యాయంతో నిండిందని, తన కుటుంబం, ఇతర గిరిజనులు నిరంతర అణచివేతకు గురవుతుండగా, కొమురం భీం ఈ అసహ్యమైన పరిస్థితుల్ని ఎదుర్కొనసాగాడని, నిజాం పాలనలో అడవి అధికారులు, జమీందార్లు గిరిజనులపై తీవ్ర పీడన కొనసాగించారని, అధికారుల వలన తండ్రి మరణం భీం మనసులో తిరుగుబాటు ఆవేశాన్ని రగిలించి, అక్కడి నుంచే ఆయన ప్రజా పోరాటం ప్రారంభమైందని అన్నారు. అంతే కాకుండా భీం జీవితం ఈ కాలంలో ప్రతి యువతకు మార్గదర్శకం కావాలని, మనం పర్యావరణ మార్పులతో, మౌలిక హక్కుల లేమితో బాధపడుతున్న ఈ కాలంలో కొమరం భీం నినాదం మరింత ప్రసంగికంగా మారిందనీ, ఆయన పోరాటం కేవలం గిరిజనుల హక్కుల కోసం మాత్రమే కాదని, మన అందరి భవిష్యత్తు కోసం. "జల్, జంగిల్, జమీన్" అనే నినాదం నేటి యువతకు మార్గదర్శకం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చిప్పకుర్తి శ్రీనివాస్ విద్యార్థి జేఏసీ చైర్మన్,చేరాల వంశీ బీసీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు, రేగుంట క్రాంతికుమార్ టీవీఎస్ జిల్లా అధ్యక్షుడు, వడ్లకొండ సంజయ్ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

### నూతన బీజేవైఎం అధ్యక్షునిగా
## కందుల రమేష్ నియామకం

**జన్నారం, అక్టోబర్ 22,సూర్య మేజర్ న్యూస్ :**



జన్నారం మండలం నూతన బీజేవైఎం అధ్యక్షుడిగా కందుల రమేష్ నియామకమయ్యారు. ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గెడం నగేష్, నిర్మల్ జిల్లా బిజెపి అధ్యక్షులు రితీష్ రాథోడ్ ఆధ్వర్యంలో కందుల రమేష్ ను సభ్యుల సూచనల మేరకు నియమించారు. మండలంలోని దేవుని గూడా గ్రామానికి చెందిన కందుల రమేష్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఆయనను నియమించినట్లు జన్నారం మండల అధ్యక్షులు గుండవరపు మధుసూదన్ రావు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా బీజేవైఎం అధ్యక్షులుగా నియమకమైన కందుల రమేష్ మాట్లాడుతూ బిజెపి పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని తెలిపారు. తనను బీజేవైఎం అధ్యక్షులుగా నియమించిన ఎంపీ గెడం నగేష్, బిజెపి నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితీష్ రాథోడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## నస్పూర్ మండలంలో ప్రభుత్వ భూముల ఆక్రమణ గురించి వివిధ పత్రిక లలో వచ్చిన దాని గురించి వివరణ

**నస్పూర్,సూర్య మేజర్ న్యూస్ :**
నస్పూర్ మండలంలో సర్వే నెంబర్.119లో ఐటీసీ అనుకోని ఆక్రమణను తొలగించి ఐటిసికి రోడ్ ఇవ్వడం,సర్వేనెంబర్.42లో నస్పూర్ ఎమ్మార్వోకి,గ్రంధాలయం,ఐటి ఆఫీస్‌కి కేటాయించిన స్థలంలో ఆక్రమణను తొలగించి ప్రభుత్వ భూమి అని బోర్డు పెట్టడం,సర్వేనెంబర్.42, సర్వేనెంబర్.43 మధ్య వివాదానికి సంబంధించి సర్వే కోసమై ఏడి,ఎస్ఎల్ ఆర్ మంచిర్యాల రాసిన లేఖ పై సర్వే చేయడం జరిగింది.నివేదిక వచ్చిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోబడుతుందని, సబ్ స్టేషన్ అనుకోని ఆక్రమణ విషయంలో ఇట్టి భూమి ప్రభుత్వ భూమి అని బోర్డు పెట్టడం జరిగిందని,ఎవరైనా ప్రభుత్వ భూములు ఆక్రమణ చేసినట్లు ఐతే శిక్షార్హులు అవుతారని తహసిల్దార్ తెలిపారు.

## కొండాపూర్ యాపలో
### కొమురం భీమ్ జయంతి వేడుకలు

**కాసిపేట, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్ :**
కాసిపేట మండలం కొండాపూర్ లో ఆదివాసీ సేనా ఆధ్వరంలో కుంరం భీం 125వ జయంతి సందర్భంగా కుంరం భీం విగ్రహానికి పూలమాలలు నివాళ్లర్పించారు. కాసిపేట మండలం ఆదివాసీ సేన అధ్యక్షుడు మడావి వెంకటేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ పెంద్రం శంకర్, మాజీ ఎంపీటీసీ మడావి భీంరావు, ఆడె శంకర్, కుర్సెంగ రాజేష్, కొట్నాక తిరుపతి, సుధాకర్ రెడ్డి, తిరుపతి రాజ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొమురం భీం జయంతి వేడుకలు

**కౌటాల సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలోని వీర్దండి గ్రామంలో కొమరం భీమ్ 86 వ జయంతిని పురస్కరించుకొని రాజ్ గోండ్ సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రాజ్ గోండ్ సేవా సమితి మండల అధ్యక్షులు పెందోర్ రాజు విగ్రహానికి పాలాభి షేకం చేసి, పూల దండ వేసారు. ఈ మేరకు ముందుగా కొమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకుని ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఆదిలాబాద్ నుంచి ఉమ్మడి ఖమ్మం వరకు నేడు కొమురం భీం జయంతి వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారని అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేనివిధంగా కొమురం భీమ్ వర్ధంతిని రాష్ట్ర పండుగగా గుర్తించడం ప్రభుత్వ పెద్దలకు రాజ్ గోండ్ సేవా సమితి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వారు తెలిపారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా జల్ జమీన్ జంగిల్ నినాదంతో కొమురం భీం ఆదివాసీల తరపున అలుపెరగని పోరాటం చేశారని ఆదివాసీలకు ఆనాడే పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని కోరారని అదేవిధంగా 1/70, పెసా చట్టం అమలు చేయాలని, ఆదివాసీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని కోరుతూ ఆనాడు నిజాం పాలనకు వ్యతిరేకంగా విరోచిత పోరాటాన్ని కొమురం భీం చేశారని ఆయన సేవలను కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ ఆదివాసీ చట్టాలకు తూట్లు పొడుస్తోందని గతంలోలానే ఎన్నికల్లో ఉన్న పాత రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని ఆదివాసీలకు అన్యాయం జరిగేలా చేస్తే మాత్రం ఆదివాసీ జాతి ఊరుకోబోదని వారు హెచ్చరించారు. కొమరం భీమ్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లేలా ఆదివాసీ బిడ్డలు కృషిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజ్ గోండ్ సేవా సమితి జిల్లా ఉపాధ్యక్షురాలు మాడవి రేణుక, మాజీ ఉప సర్పంచ్ పర్చకే బండు, గ్రామ పెద్దలు, ఉద్యోగస్తులు యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**సిర్పూర్ టి, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండలంలోని పారిగాం గ్రామంలోనీ ఆర్ అండ్ బి రోడ్డు నుండి గంగ వరకు మరియు లోనవెల్లి గ్రామంలో బారేవాడ నుండి వార్ధా నది వరకు జాతీయ ఉపాధి హామీ పథకం కింద రెండు రోడ్లు కలిపి రూ.30 లక్షల అంచనాతో మంజూరైన పొలంబాట రోడ్ల నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేసిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర




ప్రభుత్వ ప్రాయోజిత కార్యక్రమైన జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేలకు, పొలాలకు గ్రావెల్ రోడ్లు వేస్తున్నామని, ప్రతి గ్రామంలో 2 కిలోమీటర్లకు తక్కువ కాకుండా రోడ్లు నిర్మించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు లావణ్య, మాజీ జడ్పీటీసీ సత్యనారాయణ, ఎల్ములే మల్లయ్య, నేరెళ్ళ అశోక్, శ్రీనివాస్ గౌడ్, చాప్లే సుధాకర్, బాలాజీ, అభినయ్ కమలాకర్, రమేష్, సంతోష్, ఉద్ధవ్, భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహ నిర్మాణ పనుల పరిశీలన

### ప్రభుత్వం ప్రతిపాదించిన నమూనాలో అత్యంత నాణ్యంగా తెలంగాణ తల్లి విగ్రహ రూపకల్పన

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్**

బుధవారం కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహ పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. విగ్రహ నిర్మాణానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రతిపాదించిన నమూనాలో, అత్యంత నాణ్యంగా తెలంగాణ తల్లి విగ్రహ రూపకల్పన జరగాలన్నారు. నిర్ణీత గడువులోగా విగ్రహ నిర్మాణాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, కలెక్టర్ కార్యాలయ పర్యవేక్షకులు సూర్యారావు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

## పత్రాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**కాగజ్నగర్, అక్టోబర్ 22, సూర్య మెజర్ న్యూస్:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని రైతువేదికలో ఈ రోజు బుధవారం 32 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి




హరీష్ బాబు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లబ్ధిదారులు వెంటనే ఇంటి నిర్మాణ పనులు మొదలు పెట్టాలని, 45 రోజుల్లోపు బేస్మెంట్ పూర్తి చేయని పక్షంలో వారి మంజూరు పత్రాన్ని క్యాన్సల్ చేసి ఇంకో లబ్ధిదారునికి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కొన్ని చోట్ల ఫారెస్ట్ అధికారులు ఇండ్ల నిర్మాణానికి అడ్డు వస్తున్నారని, గ్రామ పంచాయతీ తీర్మానంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యనారాయణ, హౌసింగ్ ఏఈ సాజుద్దిన్, మండల అధ్యక్షురాలు లావణ్య, సత్యనారాయణ, అశోక్, శంకర్, శ్యామ్రావు, మారుతి, విలాస్, శ్రీనివాస్ గౌడ్, అశోక్ ఆర్య, అభినయ్, రాజశేఖర్, మహేష్, రంగన్న, రమేష్, బాబు, సంతోష్, ప్రశాంత్, సాయి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో యువకుడి ఆత్మహత్య

**నెన్నెల అక్టోబర్ 22, సూర్య మెజర్ న్యూస్:**



మండల కేంద్రంలోని ముస్లిం వాడకు చెందిన షేక్ యాకు 25 అనే యువకుడు మద్యం మత్తులో బుధవారం చెట్టుకురివేసుకొని ఆత్మహత్య పాల్పడ్డాడు. ఎస్సై ప్రసాద్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. యాకుబ్ మద్యానికి దానిపై తాగుతూ తిరిగేవాడని ఈ విషయంలో భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరిజరిగేవన్నారు. బుధవారం ఉదయం మద్యం మత్తులో ఇంటి నుంచి వెళ్లిపోయి మధ్యాహ్నం వరకు ఇంటికి రాకపోవడంతో అతని కోసం కుటుంబ సభ్యులు వెతికారు. గ్రామ శివారులోని రాజారెడ్డి మామిడి తోటలో ఉరి వేసుకొని మిగతాజీవిగా కనిపించాడు. మృతుడి తండ్రి మహబూబ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వివరించారు.మృతుడికి భార్య జోయా కొడుకులు, యాజ జియాన్ ఉన్నారు.

## ముగిసిన టాస్ వన్ సర్వే

**లక్షెట్టిపేట, అక్టోబర్ 22 , సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఈనెల 13 నుండి నిర్వహిస్తున్న ఫైలేరియా వ్యాధి నిర్ధారణ టాస్ వన్ సర్వే బుధవారం తో ముగిసిందని డాక్టర్ సతీష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ మాట్లాడుతూ..మండలంలోని ప్రజలందరికి 2021 నుండి 2023 వరకు వరుసగా మూడు సంవత్సరాల పాటు బోధకాలు నివారణ మాత్రలను అందజేశామని, నాలుగో విడుతలో బోధకాలు వ్యాధి ఎలిమినేషన్ లో భాగంగా వ్యాది వ్యాప్తి ఏవిధంగా వుందో తెలుసుకోవడానికి టాస్ వన్ సర్వే నిర్వహించామన్నారు. మండలంలోని వెంకట్రావుపేట, చందారం, మోదెల, ఇటిక్యాల నాలుగు గ్రామాలలో ఈ సర్వే నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో ర్యాండమ్ గా 60 ఇళ్ళలోని 105 మందికి మొత్తం 240 ఇళ్ళలోని 420 మందికి ర్యాపిడ్ టెస్ట్ కిట్ ద్వారా ఫైలేరియా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి నివేదికలు ఉన్నతాధికారులకు పంపుతున్నామని సర్వే వివరాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమం లో హెల్త్ సూపర్ వైజర్లు శోభ, మార్త, ల్యాబ్ టెక్నీషియన్ అజీజ్ ఖాన్, ఎంఎల్ హెచ్ పీ లు సుమలత, రజిత, స్రవంతి, హెల్త్ అసిస్టెంట్లు గఫూర్, ఇసాక్ అహ్మద్, వేణు , ఏఎన్ఎంలు , ఆయా గ్రామాల ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.



### సింగరేణి ఆధ్వర్యంలో ఈ నెల

## 26న బెల్లంపల్లిలో మెగా జాబ్ మేళ

### - నిరుద్యోగ యువత సద్వినియోగపరచుకోవాలి

### - సింగరేణి ఏరియా జిఎం రాధాకృష్ణ

**మందమర్రి, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్**

స్థానిక కోల్ బెల్ట్ ప్రాంతంలోని నిరుద్యోగ యువతకు ప్రభుత్వ సంస్థ సింగరేణి సంస్థ, నోబల్ ఎంపవరమెంట్ వారి సమన్వయంతో వివిధ పారిశ్రామిక రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 26న బెల్లంపల్లి పట్టణంలో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ తెలిపారు. పట్టణంలోని జీఎం కార్యాలయంలో బుధవారం జిఎం అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి వెంకట స్వామి, సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ల సహకారంతో ఈ మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామన్నారు. బెల్లంపల్లి పట్టణంలోని ఎఎంసీ మైదానంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థ, నోబెల్ ఎంపవర్ సొసైటీ వారిచే సంయుక్తంగా మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. ఈ జాబ్ మేళాకు కోల్ బెల్ట్ పరివాహ ప్రాంతాలైన మందమర్రి, రామకృష్ణాపూర్, కాసిపేట, బెల్లంపల్లి పరిసర ప్రాంతాలలోని సుమారు 4000 మంది నిరుద్యోగ యువత హాజరయ్యే విదంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో దాదాపు 70 ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నాయని వాటిలో మ్యానుఫ్యాక్చరింగ్, రిటైల్, ఐటి, నాన్ ఐటి, డిజిటల్ మార్కెటింగ్, సర్వీస్ సెంటర్లకు చెందిన ప్రముఖ సంస్థలలో నియమాకాలు చేపట్టనున్నామని, సాధ్యమైనంత వరకు అదే రోజు నియామక పత్రాలు అందే విధంగా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. సింగరేణి సంస్థ కేవలం బొగ్గు ఉత్పత్తికే పరిమితం కాకుండా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ముందుంటుందని ఆయన స్పష్టం చేశారు. ఉద్యోగాల కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా వారి సొంత ప్రాంతంలోనే వివిధ రంగాల ప్రముఖ కంపెనీలో ఉద్యోగాలు పొందేలా ఈ వేదికను ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీని ద్వారా స్థానిక యువత ఉజ్వల భవిష్యత్తుకు పునాది పడుతుందని ఆశిస్తున్నట్లు, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ నెల 26న ఉదయం 8గంటల 30 నిమిషాల నుండి సాయంత్రం 5 గంటల 30 నిమిషాలవరకు జరుగుతుందని, ఇంటర్వ్యూ కి హాజరయ్యే అభ్యర్థుల కనీస వయసు 18 సంవత్సరాల నుండి నలభై సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారు తమ జీరాక్స్ సర్టిఫికేట్ తో పాటు 7 వ తరగతి నుండి పీజీ చదువుకున్న వారు ఎవరైనా ఈ మేళాలో పాల్గొనవచ్చని తెలిపారు. నిరుద్యోగ యువతకు మైదానంలో బోజనం, నీటి వసతి ఏర్పాట్లు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఐఈడి ఎస్ఈ కిరణ్ కుమార్, సీనియర్ పర్సనల్ అధికారి సత్యనారాయణ, నోబెల్ ఎంపవర్మెంట్ స్టేట్ మేనేజర్ గోగర్ల శోభన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## "స్ట్రెస్ మేనేజ్మెంట్" పై డిగ్రీ కళాశాలలో అవగాహన

**భైంసా టౌన్,అక్టోబర్ 22,సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్ట్రెస్ మేనేజ్మెంట్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ అల్లాడి సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన జీవనశైలి, సానుకూల ఆలోచన, సమతుల ఆహారం, వ్యాయామం మానసిక ప్రశాంతతకు మూలస్తంభాలని వివరించారు. విద్యార్థులు చదువుతో పాటు మానసిక ఆరోగ్యంపై కూడా దృష్టి పెట్టాలని సూచించారు. కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ కే. రఘునాథ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ బీమా రావు, రవికుమార్, డాక్టర్ శంకర్, ఎ. రాజు, డాక్టర్ ఓం ప్రకాష్,డాక్టర్ కోసారి సంతోష్, డాక్టర్ కల్పన, డాక్టర్ నహీదా, దివ్య, శ్రావణ్య, కిషన్, రాజయ్య, రామ్మోహన్, అబ్దుల్లా, వాహిద్, ఇర్ఫాన్, ఉజుమా, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిసిపి భాస్కర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన జిఎం రాధాకృష్ణా

**మందమర్రి, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల డిసిపి ఎ భాస్కర్ ని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణా మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం మందమర్రి ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ మంచిర్యాల డి.సి.పి ఎ భాస్కర్ ని, తమ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి శాలువా సత్కరించారు. ఈ సందర్భంగా సింగరేణి ఏరియాలోని బెల్లంపల్లి పట్టణంలో ఈ నెల 26న సింగరేణి ఎఎంసి మైదానంలో జరుగు మెగా జాబ్ మేళ%–%2025 గురించి, రామకృష్ణాపూర్ లో డిసెంబర్ 3 వ తారీఖున ఆర్కేపి ఓసి పేస్ 2 ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించనున్న తరుణంలో డిసిపితో జిఎం చర్చించారు. జిఎం తో పాటు ఏరియా సెక్యూరిటీ అధికారి రవి పాల్గొన్నారు.